
# ధరిత్రి



## 3. తాయారమ్మ

**విభాసిని ఉమెన్స్ కాలేజీ సందడిగా వుంది. చైతన్యం అంతా అక్కడే మూర్తీభవించినట్లు వెలుగొందుతున్నాయి పరిసరాలన్నీ.**

**రంగు రంగుల సీతాకోక చిలుకల్లా అటూ యిటూ హడావిడిగా తిరుగుతున్నారు అమ్మాయిలంతా.**

**అదొక అందాల లోకం**

**ఆ రోజు కాలేజ్ డే**

ఆ ఆనందాల్ని అందిపుచ్చుకుని కాలేజీ వదిలి ఎవరి గమ్యం వెతుక్కుంటూ వాళ్లు వెళ్ళిపోతారు అమ్మాయిలంతా. మళ్ళీ కొత్తవాళ్ళు వచ్చి చేరుతారు.

అదొక ప్రవాహణం. కొత్త నీరు వస్తుంది. పాత నీరు కొట్టుకు పోతుంది. అది చైతన్య స్రవంతి. ఎడతెగక ప్రవహిస్తూనే వుంటుంది.

వేదిక అందంగా అలంకరించబడి వుంది. దాని మీద వివిధ కార్యక్రమాలు జరుగుతాయి. అనేక పోటీలలో గెలుపొందిన విద్యార్థినులు బహుమానాలు అందుకుంటారు. వాళ్ళ కళా నైపుణ్యాల్ని ప్రదర్శిస్తారు.

విద్యుద్దీపాలు చమక్కుమన్నాయి స్టేజిమీద. ఆ రోజు ప్రముఖ సంఘ సేవకి, సంపన్నురాలైన భానురేఖ ముఖ్య అతిథి వ్యక్త కూడా ఆమే.

కలక్టర్ నీలిమారాణి, పోలీసు ఆఫీసర్ పల్లవీరావు. అందర్నీ పిలిచారు ఆ రోజు పంక్షన్‌కి.

ప్రిన్సిపాల్ నాగేశ్వరి హడావిడిగా అటూ ఇటూ తిరుగుతూ అతిథుల్ని ఎలా రిసీవ్ చేసుకోవాలో వివరిస్తోంది విద్యార్థినులకి.

వాళ్ళు ముఖద్వారం దగ్గర నిలుచున్నారు.

కార్లన్నీ వరుసగా వచ్చి ఆగాయి కాలేజీ ఆవరణలో.

ప్రిన్సిపాల్, లెక్చెరర్‌ని, కొంతమంది విద్యార్థినులు వారికి ఎదురుగా వెళ్ళి సాదరంగా ఆహ్వానించారు.

వాళ్ళు హుందాగా వచ్చి ముందు వరుసలో కూర్చున్నారు. ఇంగ్లీషు లెక్చెరర్ వాసంతి ప్రముఖుల్ని స్టేజీమీదకి ఆహ్వానించింది ప్రిన్సిపాల్‌తో సహా.

పోలీసు ఆఫీసర్ పల్లవీరావు యూనిఫారంతోనే స్టేజిమీదకొచ్చింది. తరువాత అటునించటే డ్యూటీ మీద వెళ్ళాలని. కలక్టర్ మాత్రం అన్నిపనులూ పక్కనపెట్టి ఆ రోజు అక్కడి కార్యక్రమం సాంతం చూడాలనే వచ్చారు.

వివిధ పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు బహుమతి ప్రదానం జరిగింది. అమ్మాయింతా ఉత్సాహంగా వేదికమీదకెళ్ళి బహుమతులు అందుకుంటున్నారు.

అమ్మాయిలలో ఉత్సాహం ఉరకలు వేస్తోంది.

వీళ్ళందరికీ అతీతంగా అక్కడికి కొంచెం దూరంలో ఓ స్తంభానికి ఆనుకుని నిలుచుంది ఒక అమ్మాయి.

నీలిరంగు చుడీదార్, నీలిరాళ్ళు పొదిగిన ఆర్టిఫిషియల్ నగలు, ముఖానికి నీలిరంగు స్టిక్కరు, నీలిమబ్బు కమ్మిన చందమామలా మెరిసిపోతోందా అమ్మాయి.

ఆమె పేరు ధరిత్రి.

"ధరిత్రి, ధరిత్రి" అని ఒకటి రెండుసార్లు పిలిస్తే పెళ్ళి బహుమతులు అందుకుని వచ్చింది.

మానస సరోవరంలో తేలియాడే రాజహంసలా రెండు మూడు సార్లు స్టేజిమీదకొచ్చిన ధరిత్రిని మురిపెంగా చూసింది భానురేఖ.

"ఎంత అందంగా వుంది?" అనుకుంది మనసులో. ఎక్కువ మెరిట్ స్కాలర్‌షిప్‌లు అందుకుంది ధరిత్రి. మళ్ళీ అలా ఆ స్తంభానికి ఆనుకుని నిలుచుని వుంది. ఆమెలో అనేక ఆలోచనలు ఇంకా ఈ కాలేజీతో అనుబంధం సరి. తరువాత పరిస్థితి ఏమిటి?

మధ్యతరగతి మందహాసం. ఇంతవరకూ స్కాలర్‌షిప్పులతోనే చదివింది. కొన్ని ట్యూషన్లు చెప్పి ఆ డబ్బుతో తన సరదాలు తీర్చుకుంటోంది.

ధరిత్రిని చూసినవాళ్ళెవరూ ఆమెకు ఏమీలేదు అనుకోరు. ఆ పిల్ల ప్రతీ కదలిక హుందాగా వుంటుంది.

ఒక్కసారి ఆమె అంతరంగంలో జగదీష్ మెదిలాడు. తన డిగ్రీ అయిపోతే జగదీష్‌తో జీవితాన్ని పంచుకుంటుంది. ఇది నిజమా? లేక భ్రాంతా? జగదీష్ శ్రీమంతుడు. తన రూపలావణ్యాలని చూసి ప్రేమించాడు. అతని డబ్బుని తను ఆశించలేదు. అతని ప్రేమనే కాంక్షించింది.

జగదీష్‌తో పరిచయం చిత్రంగా జరిగింది. స్నేహితురాలు ప్రేమ ఇంట్లో మొట్టమొదటిసారిగా పరిచయం ఏర్పడింది. అది ప్రణయంగా మారడానికి ఎక్కువకాలం పట్టలేదు.

సినిమాలు, షికార్లు, సరదాలు, సంబరాలు ఇంకా ఎన్నో?

"సభాసదులకు నమస్కారాలు! అమ్మా యిలకు ఆశీస్సులు".

కంచుకంఠం మ్రోగడంతో ఉలిక్కిపడి ఆలోచనల నుండి తేరుకుంది ధరిత్రి.

సంఘసేవాపరాయణురాలు భానురేఖ గొంతు ప్రవాహ వేగంగా సాగుతోంది. ఆడపిల్లలకి ధైర్యసాహసాలు ముఖ్యమని, ఎంతటి జటిలమైన సమస్యనైనా బుద్ధిబలంతో పరిష్కరించుకోవాలని, కట్నం యిచ్చి వరుణ్ణి కొనుక్కోవద్దని, మగవాడి అహంకారానికి బలి కావద్దని ఎవరైనా తనకి అన్యాయం చేస్తే చట్టపరంగా వాడి మీద చర్య తీసుకోవాలని, ఇటీవల ఒక మైనరు బాలికను రేప్‌చేసి హత్య చేసిన నేరానికి ధనంజయ్ అనుభవించిన ఉరి శిక్ష గురించి ధాటిగా చెప్పింది. ఎవరికైనా ఏ సమయంలోనైనా తగిన సహాయం అందించగల నని నొక్కి వక్కాణించింది భానురేఖ.

అమ్మాయిలంతా చప్పట్లు కొట్టారు.

సభ ముగిసింది.

నవజీవన నిర్మాణానికి పునాదులు వేసుకుంటూ అమ్మాయిలందరూ ఎవరిదారిన వారు వెళ్ళారు ఒకరి అడ్రసులు ఒకరు తీసుకుని.

జగదీష్‌ని కలవాలి అనుకుంటూ కాలేజీ దాటింది ధరిత్రి.

❁ ❁ ❁

"జగదీష్ మనం పెళ్ళిచేసుకుందాం. నా డిగ్రీ పూర్తయింది. మీ పెద్దవాళ్ళతో ఎప్పుడు మాట్లాడతావు?" ఓ మునిమాపువేళ పార్కులో పచ్చికమీద కూచుని జగదీష్ వైపు చూస్తూ అంది ధరిత్రి.

"పెళ్ళి అంత అవసరమంటావా ధరిత్రీ?"

"మరి ఎందుకు ప్రేమించావు?"

"ప్రేమ వేరు, పెళ్ళి వేరు. ప్రేమించిన వాళ్ళందరినీ పెళ్ళాడాలంటే నేను వంద పెళ్ళిళ్ళు చేసుకోవాలి. అంత సీను లేదు. నన్ను మరిచిపో హాయిగా ఎవరినైనా పెళ్ళి చేసుకో"

"నా సర్వస్వం హరించావ్"

"అది నీ ఇష్ట ప్రకారమే జరిగింది"

"కానీ జగదీష్ నన్ను నమ్మించి మోసగించావు"


# ప్రియదత్త

సకుటుంబ సచిత్ర వారపత్రిక

**విడి ప్రతి వెల : 5 రూపాయలు**

**చందా వివరాలు**

సంవత్సర చందా (పోస్టు ద్వారా) రూ. 250/-

అర్ధ సంవత్సర చందా (పోస్టు ద్వారా) రూ. 125/-

# ఆటవిడుపు

సకుటుంబ సచిత్ర వారపత్రిక

**విడి ప్రతి వెల : 8 రూపాయలు**

**చందా వివరాలు**

సంవత్సర చందా (పోస్టు ద్వారా) రూ. 80/-

అర్ధ సంవత్సర చందా (పోస్టు ద్వారా) రూ. 40/-

**సంవత్సర చందాగా రూ. 300 చెల్లించిన పాఠకులకి ప్రియదత్త సకుటుంబ సచిత్ర వారపత్రికతోపాటు పిల్లల సచిత్ర మాసపత్రిక 'ఆటవిడుపు'ని కూడా ఏడాదిపాటు పోస్టు ద్వారా మీ ఇంటికి పంపటం జరుగుతుంది. ఈ సదవకాశాన్ని పాఠకులు సద్వినియోగం చేసుకోవలసినదిగా మనవి చేస్తున్నాము.**

**మీ చందా మొత్తాన్ని మనియార్డర్ లేదా డిమాండు డ్రాఫ్టు ద్వారా 'ఆంధ్ర ప్రచురణ ప్రైవేట్ లిమిటెడ్' పేర 103/1, లజ్ చర్చి రోడ్, మైలాపూర్, చెన్నయ్ - 600 004 చిరునామాకి పంపగోరుతున్నాము.**

పంపినవారి పేరు, పూర్తి చిరునామా పిన్‌కోడ్‌తో సహా రాయవలసిందిగా మనవి చేస్తున్నాము.

చెన్నయ్‌లో ఉన్నవారు చెక్కు ద్వారా చందా మొత్తాన్ని పంపవచ్చు.

## వర్షహర్షం



శీతల మంద పవనకర స్పర్శకు
పులకిత కిరణ చరణాల నడకవుతుంది
మేఘబాల రసవీణియ తీగలపై
సుమధుర సంగీత స్వర
గీతాలాపనవుతుంది
మబ్బుల మౌనరాగ మంజరిలో
మురిపాల ముత్యాల సిరిజల్లులా కురిసి
బీడువారిన పుడమి యెదను తడిమి
సప్తవర్ణ హరివిల్లును
ఆహ్వానిస్తుంది
శరత్కాల వెన్నెల సోనలా విరిసి విరిసి
పారవశ్య రసావిష్కరణగావిస్తుంది
ఒక్కొక్క చినుకు అమృత బిందువై
అంతుపట్టని అనాధ సింధువై
హాలికుని ఆనందాత్మ బంధువై
అమరత్వం చెందుతుంది
మెరుపుల విద్యుల్లతా పరిమళాన్ని
చీకటి ముఖానికి పులిమి
ఆకలి బతుకుల ఆలోచనలలో
సృజనాత్మకతను ఆవిష్కరిస్తుంది
మట్టిపొరల పాదాలను అభిషేకించి
మౌనవ్యధల రోదనలకు తెరదించి
శుభ్రజ్యోత్స్న తేజంలా
కిసలయభుజంలా
వర్షం హర్షాతిరేఖల
ప్రాణనాదమవుతుంది

**- సి. కామేశ్వరరావు**

'ఉష్ నన్ను విసిగించకు. గుడ్‌బై" అని

"హాయ్ శోభా" అంటూ ఓ కొత్త అమ్మాయి భుజం చుట్టూ చేతులు వేసి నడిపించుకు పోయాడు.

ఉప్పెనలా దుఃఖం ముంచుకొచ్చింది ధరిత్రికి. ఎంత మోసం? నువ్వే నా సర్వస్వం, నా హృదయరాణివి నువ్వే, నా జీవన సంగీతానివి నువ్వే, నీకు ధరిత్రి అన్న పేరు కంటే రతీదేవి అని పేరు పెడితే ఎంత బావుండేదో. ఈ మాటలన్నీ ఏవీ? తరతరాల నుంచీ ఆడది ఇలా మగవాడి చేతిలో మోసపోతూనే వుందా?

ఎంత జటిలమైన సమస్యనైనా తనకు తానుగానే పరిష్కరించుకోవాలి. ఆడపిల్లకి ధైర్యమే ఆభరణం. అవసరమైతే చట్టపరంగా కూడా యాక్షన్ తీసుకోవచ్చు. ఒక్కసారి భానురేఖ మాటలు అంతరంగంలో మెదిలాయి.

ఓ కొత్త ఆలోచన ఆమెలో రూపుదిద్దుకుంది.

❊ ❊ ❊

"నా పేరు ధరిత్రి. విభాసిని ఉమెన్స్ కాలేజీలో చదివి బి.ఎస్.సి. ఫస్టుక్లాసులో పాసయ్యాను. మీ నుంచి నాకో సహాయం కావాలి" అంది ఆ అమ్మాయి భానురేఖకు ఎదురుగా నిలుచుని.

ఓసారి గోల్డు ఫ్రేమ్ కళ్ళద్దాలు సవరించుకొని "నీకెలాంటి సహాయం కావాలి? ఉద్యోగమా?" అంది భానురేఖ సోఫాలో చేరబడి.

"కాదు"

"మరి?"

"నన్ను ఒక అబ్బాయి పెళ్ళి చేసుకుంటానని నమ్మించి మోసగించాడు. అతనికి బుద్ధిచెప్పి, అతనితో నా పెళ్ళి జరిపించాలి"

"ష్యూర్. అతనెక్కడుంటాడో నీకు తెలుసునా?"

"తెలియదు. అతను ఒక శ్రీమంతుడు. నా స్నేహితురాలి ఇంటిదగ్గర పరిచయమయ్యాడు. ఇద్దరం గాఢంగా ప్రేమించుకున్నాం. నీ చదువు పూర్తికానీ పెళ్ళి చేసుకుందాం అన్నాడు. తీరా చదువు పూర్తయిన తరువాత నా ప్రేమని త్రోసిరాజని ఇంకొకరి భుజం మీద చెయ్యి వేసుకుని వెళ్ళిపోయాడు"

"ఐసీ! మీ తల్లిదండ్రులేమన్నారు?"

"నాకు తల్లిదండ్రులు లేరు. నానమ్మ నన్ను పెంచి పెద్ద చేసింది నాలుగిళ్ళలో వంటపని చేసి. నేను నా స్వశక్తితో ఇంతవరకూ చదువుకోగలిగాను. ఇప్పుడు నానమ్మ కూడా బాగా వృద్ధురాలయ్యింది."

"నువ్వు అతని డబ్బుకి ఆశించి వుంటావని ఆ అబ్బాయి అనుకుని వుండొచ్చుగా?"

"కాదు ప్రేమించిన నేరానికి అతన్ని పెళ్ళిచేసుకోవాలనుకుంటున్నాను."

కాళ్ళు నొప్పెడుతున్నాయి ధరిత్రికి. ఈమె సంఘసేవికా? దర్పం, హుందాతనం మూసపోసినట్టున్న భానురేఖను చూస్తూ అనుకుంది ధరిత్రి.

"కూచోవచ్చా మేడమ్?" నెమ్మదిగా అంది ధరిత్రి.

"కూచోమ్మా" అని పనిమనిషిని కేకేసి కాఫీ తెప్పించి యిచ్చింది.

భానురేఖ సహాయాన్ని పొంది తన సమస్యని పరిష్కరించుకోవాలనుకుంది. "మేడమ్ మీమీద ఎంతో ఆశపెట్టుకున్నాను" అంది సజల నయనాలతో.

"తప్పకుండా సహాయం చేస్తాను. నువ్వేళ్ళమ్మా అన్నట్లు ఆధారాలేమైనా వున్నాయా?" ప్రశ్నించింది భానురేఖ.

"ఉన్నాయి. అతను నాకు రాసిన ఉత్తరాలు, ఇంకా ఫోటోలు"

"సరే వాటిని పట్టుకురా" అంటూ లోపలికి నడిచింది భానురేఖ. క్షణకాలం అలా చూస్తూ వుండిపోయి, ఆటుపిమ్మట బైటికి నడిచింది ధరిత్రి.

ఈమె సహాయం మీద తన భవిష్యత్తు ఆధారపడి వుంది అనుకుంటూ.

రెండు రోజుల తరువాత ఫోటోలు ఉత్తరాలతో భానురేఖ ఇంటికి వెళ్ళింది ధరిత్రి.

ముగ్గురు, నలుగురు మహిళామణులతో మాట్లాడుతూ కూచునుంది భానురేఖ.

ధరిత్రిని చూస్తూనే "రామ్మా రా " అంటూ ఈ అమ్మాయి పేరు ధరిత్రి తను ఒక మగవాడి చేత మోసపోయిందట. నా సహాయాన్ని అర్థించి వచ్చింది" అంటూ ఆ హై సొసైటీ మహిళలకి పరిచయం చేసింది.

"భానురేఖగారు తలుచుకుంటే సాధించలేనిది లేదు. నువ్వు నిశ్చింతగా వుండమ్మాయ్" అన్నారు వాళ్ళు ముక్తకంఠంతో.

ఏదో ధైర్యం వచ్చినట్లయ్యింది ధరిత్రికి.

"మేడమ్" అని ఏదో అనబోయింది ధరిత్రి.

'మేడమ్! ఏమిటమ్మా! అంటీ అని పిలువు. నీలాంటివాళ్ళంతా నా బంధువులే. నిన్ను చూస్తూ వుంటే నా మనసు కరిగి నీరవుతోంది. ఏవీ ఆధారాలు తెచ్చావా?"

"తెచ్చాను అంటీ" ఫోటోలు, ఉత్తరాలు ఆమె చేతిలో పెట్టింది.

వాటిని చూస్తున్న భానురేఖ ముఖంలో రంగులు మారాయి. పెదవులు అదురుతున్నాయి.

"ఏదీ చూడనివ్వండి భానురేఖగారూ!" అంటూ ఆసక్తిగా ఆమె దగ్గరగా వెళ్ళి వంగి చూశారు.

తనని తాను సంబాళించుకుని వాళ్ళకీ చూపించింది.

"ఎంత అమాయకంగా వున్నాడు. అసలు మోసగాడిలా అనిపిస్తున్నాడండీ?" వాళ్ళందరూ తలో కామెంటూ విసిరారు.

"అవును. అని నువ్వెళ్ళమ్మా ధరిత్రీ. నేను అన్నీ చూసి నీకు కబురు చేస్తాను" అంది భానురేఖ.

కొండంత ధైర్యంతో వెనుదిరిగింది ధరిత్రి.

❊ ❊ ❊

కాలుగాలిన పిల్లిలా అటూ యిటూ పచార్లు చేస్తోంది భానురేఖ. ఈ సమస్యనించి ధరిత్రిని ఎలా తప్పించడం? తాను ఆమెకి వాగ్దానం చేసింది న్యాయం చేస్తానని. కానీ ఇది సాధ్యమా? న్యాయ పోరాటంలో చివరికి జయం ఎవరికి? ధరిత్రికా? జగదీశ్‌కా?

తను అనేక సభలలో స్త్రీ పక్షంలో వాదించింది. ఉపన్యాసాలు యిచ్చింది. తరతరాల నుండీ స్త్రీ మగవాడి దౌర్జన్యానికి ఎలా బలైపోతోందో, ఈనాడు స్త్రీలలో ఎలాంటి మార్పు రావాలో అన్నీ ఏకధాటిగా చెప్పింది.

నాటి న్యాయం పురుషుడి పక్షంలో వుంది. నేటి న్యాయం మహిళ పక్షాన వుంది. జగదీశ్‌ని రక్షించడం అసాధ్యం.

ధరిత్రికి ఏం సమాధానం చెప్పాలి? క్షమాభిక్ష ఆమె పెడితే జగదీశ్ రక్షింపబడతాడు. కానీ తాను ఆమెకి యిచ్చిన మాట?

ఆలోచననతో తల బరువెక్కింది. వేడి వేడిగా కాఫీ తాగి సోఫాలో వెనక్కి వాలి కూచుంది.

ఆమె కను రెప్పలు బరువుగా వాలుతున్నాయి.

వాటి వెనుక ఎన్నో దృశ్యాలు కలగాపులగంగా చేరి ఆమెను భయపెడుతున్నాయి.

భగవాన్ ఏమిటీ పరీక్ష?

❋ ❋ ❋

నెల రోజులు గిర్రున తిరిగాయి. భానురేఖ నుండి ఎలాంటి కబురు రాలేదు. త్వరలోనే నీకు కబురు చేస్తానన్న ఆమె ఎందుకు కబురు చెయ్యలేదు? ధరిత్రి హృదయం ఆందోళనతో నిండిపోయింది. ప్రతీక్షణం కనులు తడుస్తున్నాయి.

నిజంగా ఆమె తనకి న్యాయం చేస్తుందా? తన గతి ఏమిటి? అసహనంగా అటూ యిటూ తిరిగింది. ఈ సంగతి నానమ్మకి తెలిస్తే సహించ గలదా? ఆమె గుండె ఆగిపోదూ? ఏం చెయ్యాలి?

ఆమె అడుగులు భానురేఖ ఇంటిపైపుగా పడ్డాయి. ఆమె ఇన్నాళ్ళయినా తనకి కబురు చెయ్యలేదు. పనుల వత్తిడిలో అలా చేసి వుండొచ్చు. ఓసారి ఆమెను కలిసి వస్తే ఏం పోయింది?

ఆమె ఇంటిని సమీపించింది.

తలుపులు తెరిచే వున్నాయి. ఇల్లంతా నిశ్శబ్దంగా వుంది. తోటమాలి దూరంగా మొక్కలకు నీళ్ళు పెడుతున్నాడు. ఒకటి రెండు సార్లు రావడంచేత గూర్ఖా తనని అటకాయించలేదు.

ఇంట్లో పనివాళ్ళు ఎవరూ కనిపించలేదు. డ్రాయింగు రూమ్ తలుపులు తెరిచే వున్నాయి.

భానురేఖ జాడలేదు. బహుశా ఆమె ఇంట్లో వుండి వుండదు. ఏ మీటింగుకైనా వెళ్ళిందేమో.

డ్రాయింగు రూమ్‌లోకి తొంగి చూసింది. టేబుల్ నిండా ఏవేవో కాగితాలు పరిచి వున్నాయి. ఎందుకో వాటిని చూడాలనిపించింది.

టేబుల్ దగ్గరకు నడిచింది. కొన్ని కాగితాలు తీసి చూసింది. తనలాంటివారెవరో యిచ్చిన ఋజువులు సాక్ష్యాలు.

చిన్నగా నవ్వుకుంది ధరిత్రి.

భానురేఖ సామాజిక రుగ్మతల్ని రూపుమాపే సంఘసేవాపరాయణురాలు. మహిళల్ని ప్రభావితం చేసే చైతన్య ప్రవంతి. అందుచేత ఆమెను ఎందరో ఆశ్రయిస్తారు. చివరగా తాను అందించిన ఫోటోలు లెటర్లు కనిపించాయి.

ఐతే భానురేఖగారు ఈ ప్రయత్నంలోనే వున్నారన్నమాట. గుండెల నిండుగా ఊపిరి పీల్చుకుంది ధరిత్రి.

ఒకవేళ భానురేఖ మేడమీద వుందేమో, నెమ్మదిగా మేడమెట్లెక్కింది.

ఓ గది ముందు ఠక్కున ఆగింది. గది తలుపులు దగ్గరగా వేసి వున్నాయి. లోపల నుంచి ఏవో మాటలు వినిపిస్తున్నాయి. ఓ మగ, ఓ ఆడ గొంతులు. ఒక గొంతు భానురేఖది, రెండో గొంతు కూడా పరిచితమైనట్లుగానే అనిపిస్తోంది.

"జగదీశ్ నీకెన్నిసార్లు చెప్పాను. ఇలాంటి పనులు చేసి నా పీకల మీదకి తేవద్దని?"

"ఏమిటి మామ్ నీ ఉద్దేశం? నేనేం తప్పు చేశాను?"

"తప్పు చేశావో ఒప్పు చేశావో నాకు తెలియదు. కానీ నాకు లేనిపోని టెన్షన్లు తెచ్చి పెడుతున్నావు. ఒక్కగానొక్క కొడుకువి కదాని నిన్ను అల్లారుముద్దుగా పెంచాను. చివరికి



ఇటీవల ఫిలిప్స్ ఇంటర్నేషనల్ (హాలెండ్) కంపెనీ వారి "బెస్ట్ సర్వీసు ఓరియంటెడ్ లేడీ" అవార్డును, దుబాయ్‌లోని తాజ్ హోటల్‌లో జరిగిన ఒక కార్యక్రమంలో ఇండియా, పాకిస్థాన్ దేశాల ఫిలిప్స్ కంపెనీ ఎక్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ వెంకటరమణి ద్వారా అందుకున్న శ్రీమతి కొల్లేపల్లి రత్నావతి.

నువ్విలా తయారయ్యావు. మీ డాడీ దేశాలు పట్టిపోయాడు. సంఘంలో నాకు అంతో యింతో పేరుంది, డబ్బుంది. కానీ... కానీ..."

"ఏమిటి మమ్మీ?"

"జగదీశ్ నీ మీద ఎన్నో ఆశలు పెట్టుకున్నాను. కానీ నా ఆశల్ని వమ్ము చేస్తూ తప్పుదారిలో పయనిస్తున్నావు. నిన్నటికి నిన్న రాధ హత్య కేసులో దోషిగా నిలిచావు. దాని నుండి నిన్ను తప్పించడానికి నానా అగచాట్లూ పడ్డాను. అంతక్రితం నమిత ఆత్మహత్య కేసులోనూ నువ్వే దోషివి. అప్పుడూ నిన్ను బైటికి లాగాను. ఇక నావల్ల కాదు బాబూ. ఇలాంటి పనులు ఇటుపై మానేయ్"

"నేనేం చేశాను?"

"ఏం చెయ్యలేదా?"

"లేదు"

"ధరిత్రి ఎవరు?"

"ధరిత్రా? ఎడ్రసులేని ఉత్తరం"

"నువ్వనుకున్నట్లు ఆమె అడ్రసులేని ఉత్తరం కాదు. గడుసు పిండంలా వుంది. నన్నే నమ్ముకుని నా యింటికొచ్చింది న్యాయం చెయ్యమని. నీకూ నాకూ ఉన్న సంబంధం తెలియదా పిల్లకి. ఇప్పుడే మేల్కోవాలి మనం. నీ జీవిత గమనాన్ని మార్చుకో. ప్రఖ్యాత పారిశ్రామికవేత్త శాలినీ దేవేంద్రగారి ఏకైక కుమార్తెతో నీ వివాహం జరిపిస్తాను. నువ్వు ముందు ఈ దేశం నుంచి వెళ్ళిపో. నీ మామయ్య అమెరికాలో వున్నాడు. అక్కడికి వెళ్ళి ఆరు నెలలు అక్కడ వుంఢు. ఈ లోగా నేను అన్నీ చక్కదిద్దుతాను.

ధరిత్రి బుర్ర గిర్రున తిరిగింది. కాలి కింద భూమి పగిలినట్లయ్యింది. మెట్లన్నీ దిగి ఎలా వచ్చిందో ఆమెకే తెలియదు.

ఎంత మోసం. కంచే చేను మేస్తే.. మెల్లిగా డ్రాయింగు రూమ్‌లోకి దూరి తను భానురేఖకు యిచ్చిన ఫోటోలు ఉత్తరాలు తీసుకుని వడివడిగా రోడ్డుమీదికొచ్చి జనంలో కలిసిపోయింది.

❋ ❋ ❋

ఎయిర్‌పోర్ట్ హడావిడిగా వుంది. ఇంకా కొంత టైము వుంది ఫ్లయిట్ బయలుదేరడానికి. జగదీశ్, భానురేఖ కూర్చుని వున్నారక్కడ.

భానురేఖ నలుదిక్కులూ చూస్తూ కూచుంది. ఆమె కళ్ళల్లో ఏదో భయం కదలాడుతోంది. జగదీశ్ వేగంగా ఈ దేశాన్ని వదిలి వెళ్ళిపోవాలి. ఒకటి రెండు రోజులలో ఆ అమ్మాయి వస్తుంది. జగదీశ్ అనే కుర్రాడు అసలు లేనే లేడట అని చెప్పి పంపిం చెయ్యవచ్చు. తరువాత కథ మామూలే." ఇంకొక ఐదు నిముషాలలో ఫ్లయిట్ బయలుదేరడానికి సిద్ధంగా వుంది. ఎనౌన్స్‌మెంట్ వినవచ్చింది.

లేచి నిలుచున్నాడు జగదీశ్

"మీరేనా జగదీశ్? యూఆర్ అండర్ అరెస్ట్" ఆ మాటలు వినవచ్చిన వైపు చూశారు భానురేఖ, జగదీశ్‌లు.

ఎదురుగా పోలీసులతో నిలిచి వుంది ధరిత్రి.

భానురేఖ ముఖం పాలిపోయింది. ఏదో చెప్పబోయింది.

"ఏదైనా వుంటే కోర్టులో తేల్చుకోండి మేడమ్" అన్నాడు పోలీసు అధికారి.

ఎంతటి జటిలమైన సమస్యనైనా బుద్ధిబలంతో అమ్మాయిలు పరిష్కరించుకోవాలి. తరతరాల నుండి మగవాడి దౌర్జన్యానికి బానిస అయిపోతోంది ఆడది. భానురేఖ మాటలు భానురేఖకే వింతగా వినిపించాయి.

పోలీసులు అరెస్టు చేసి తీసుకెళ్తున్న కొడుకు వైపు చూస్తూ అచేతనంగా నిలబడి వుండిపోయింది ఆ ప్రముఖ సంఘసేవకి భానురేఖ.

ఆమెవైపు చిరునవ్వుతో చూసి విజయగర్వంతో వెనుదిరిగింది ధరిత్రి. ❋